జ్వాల తెలుగు న్యూస్

RNI NO : TELTEL/2023/88524

# మెదక్ టుడే

MEDAK TODAY

తెలుగు దిన పత్రిక...

బుధవారం, 03 డిసెంబర్ 2025 | మెదక్ | పేజీలు :4 | వెల రూ.:2 | ఎడిటర్: సిహెచ్. శివకుమార్ | సంపుటి 02 | సంచిక 27


# సోనియా, రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదు

**న్యూ ఢిల్లీ :** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీలపై కేసులు పెడితే భయపడేది లేదని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ దేశం కోసం గాంధీ కుటుంబం త్యాగం చేసిందని గుర్తుచేశారు. నేషనల్ హెరాల్డ్ సిబ్బందికి ఆర్థిక సాయం మాత్రమే అందించారని తెలిపారు. హైదరాబాద్?లోని గాంధీభవన్‌లో నిర్వహించిన పీసీసీ వర్కింగ్ కమిటీ సమావే శంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రైవేటు సంస్థల్లో పనిచేసే వారికి రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి సౌకర్యాలు ఉండవని, వారి కోసం మంచి ఆలోచనతో ఆర్థికంగా ఆదుకునేందుకు షేర్ క్యాపిటల్‌కు సంబంధించి కాంగ్రెస్ పార్టీ నుంచి నిధులు బదిలీ చేసి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇచ్చారని రేవంత్? రెడ్డి తెలిపారు. ఏ ఒక్క రూపాయి ప్రభుత్వానికి సంబంధించినది కాదని, ఎవరూ జేబులో ఒక్క రూపాయి కూడా వేసుకోలేదని తెలిపారు. ఆస్తులన్నీ నెహ్రూవేనని వారసత్వంగా ఉన్న పత్రికను నడపాలని కాంగ్రెస్ పార్టీ ప్రయత్నించినట్లు చెప్పారు. మనీలాండరింగ్ కేసు, ఈడీ కేసులు పెట్టి మానసికంగా సోనియా, రాహుల్ గాంధీలను వేధిస్తారా అంటూ బీజేపీపై మండిపడ్డారు. పార్టీకి పత్రిక ఉండా లనే : ఎప్పుడో మూతపడిన నేషనల్ హెరాల్డ్ పత్రిక సిబ్బందిని మంచి ఆలోచనతో ఆర్థికంగా ఆదుకున్నారని సీఎం పేర్కొన్నారు. పత్రికను తిరిగి నడిపించాలంటే బోర్డు ఆఫ్ డైరెక్టర్లుగా కొంతమంది కాంగ్రెస్ నాయకులను తీసుకున్నారన్న రేవంత్ కాంగ్రెస్ పార్టీకి ఒక పత్రిక ఉండాలని నేషనల్ హెరాల్డ్‌ను




పునరుద్ధరించే ప్రక్రియ చేపట్టారని తెలిపారు. మానసిక ధైర్యం కోల్పోకుండా సోనియా, రాహుల్ గాంధీలు కేసులను ధైర్యంగా ఎదుర్కొన్నట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. దేశం కోసం ప్రాణాలిచ్చిన కుటుంబం నుంచి వచ్చామని, ఇలాంటి కేసులకు భయపడమని తేల్చి చెప్పారు. దేశ స్థాయిలో ఓట్ల చోరీ కార్యక్రమాన్ని బయటపెట్టే సరికి భయపడే వేధింపులు మొదలుపెట్టారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా ఓట్ల చోరీ ప్రచారాలను అడ్డుకోవాలనే సోనియా, రాహుల్‌పై మళ్లీ కేసులు పెట్టినట్లు ఆయన విమర్శించారు. సోనియా, రాహుల్‌పై పెట్టిన అక్రమ కేసులను ఖండిస్తూ ప్రధానికి లేఖ రాస్తున్నట్లు ప్రకటించారు. సోనియా, రాహుల్‌కు తెలంగాణ ప్రజల తరఫున అండగా నిలబడతామన్నారునాలుగు విమానాశ్రయాలకు త్వరలోనే శిలాఫలకాలు : హైదరాబాద్ నగరం లోపల కాలుష్యం వెదజల్లే పరిశ్రమలను బయటకు తరలిస్తామని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. కోర్? అర్బన్? రీజియన్? ఎకానమీ, పెరి అర్బన్ రీజియన్ ఎకానమీ అభివృద్ధికి ప్రణాళికలు రచిస్తున్నట్లు తెలిపారు. రీజినల్? రింగ్? రోడ్డు అవతల రూరల్ అగ్రికల్చరల్ రీజియన్ ఎకానమీ వస్తోందని వెల్లడించారు. తెలంగాణకు మరో నాలుగు విమానాశ్రయాలు వస్తున్నాయన్నారు. వాటికి త్వరలోనే శిలాఫలకాలు వేసుకుందామన్నారు. కోటిమంది మహిళలకు కోటి చీరలు ఇవ్వాలని నిర్ణయించి, ప్రతి ఆడబిడ్డకు ఇందిరమ్మ ప్రభుత్వం చీర రూపంలో సారె పెడుతుందని సీఎం పేర్కొన్నారు. ప్రధాని మోదీ, ఏపీ సీఎం చంద్రబాబుతో మాట్లాడి మచిలీపట్నం పోర్టును తీసుకున్నామని అక్కడి నుంచి రహదారులు, రైల్వే లైన్లు వస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వాటితో పాటే తెలంగాణకు బుల్లెట్ రైలు కూడా వస్తోందని అన్నారు. గుజరాత్‌కు ఇచ్చేవన్నీ తెలంగాణకు ఇవ్వాలని మోదీని రేపు కలిసి విజ్ఞప్తి చేయనున్నట్లు ప్రకటించారు. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో కేంద్రం నుంచి నిధులను ఒకటికి వందసార్లు అడుగుతామని, ఒకటికి 50 సార్లు దిల్లీ వెళ్తామని తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న పనులను డీసీసీ అధ్యక్షులే ప్రజలకు చెప్పాలని కొత్తగా బాధ్యతలు స్వీకరించిన జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులకు సూచించారు.

# గ్లోబల్ సమ్మిట్‌పై సమీక్ష



**హైదరాబాద్, డిసెంబర్ 02:** మరికొద్ది రోజుల్లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ హైదరాబాద్ వేదికగా జరగనుంది. ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా.. తెలంగాణ బ్రాండ్ మరింత విశ్వవ్యాప్తమయ్యేలా ఈ సమ్మిట్ ఏర్పాట్లు చేయాలని ఉన్నతాధికారులను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి.శ్రీధర్ బాబు ఆదేశించారు. మంగళవారం ఫ్యూచర్ సిటీ వేదికగా జరుగుతున్న ఈ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి శ్రీధర్ బాబు స్వయంగా పరిశీలించారు. ఏ ఒక్క చిన్న పొరపాటు జరగకుండా అన్ని విభాగాల సమన్వయంతో పని చేయాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన స్పష్టం చేశారు. విభాగాల వారీగా అప్పగించిన బాధ్యతలు, వాటి పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు సమీక్షించారు. పలు దేశాలతోపాటు వివిధ రాష్ట్రాల నుంచి వచ్చే డెలిగేట్స్, అతిథులు ఎవరికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా పనులు చేపట్టాలని సూచించారు. పార్కింగ్, లాజిస్టిక్స్, హాస్పిటాలిటీ, శానిటేషన్‌పై ప్రత్యేక దృష్టి సారించాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ సమ్మిట్ వేదిక వద్ద నుంచే ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుతోపాటు ఇతర విభాగాల ఉన్నతాధికారులతో మంత్రి ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు ఆయన దిశానిర్దేశం చేశారు. డిసెంబర్ 5వ తేదీ లోపు పనులన్నీ పూర్తి చేసి.. 6వ తేదీన డ్రై రన్ కండక్ట్ చేయాలని ఉన్నతాధికారులను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశిం చారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్‌లోని ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2047 ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోంది. ఈ సమ్మిట్‌కు దేశ విదేశాల నుంచి భారీగా ప్రతినిధులు హైదరాబాద్ తరలిరానున్నారు. ఈ నేపథ్యంలో ఎవరికి ఎటువంటి అసౌ కర్యం కలగకుండా.. ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తుంది. అలాగే భద్రతను సైతం కట్టుదిట్టం చేస్తుంది. శివధర్ రెడ్డి పోలీస్ అధికారులతో సమీక్ష నిర్వహించిన సంగతి తెలిసిందే

# హైదరాబాద్ మెట్రో స్టేషన్లలో ట్రాన్స్‌జెండర్లకు జాబులు



**హైదరాబాద్ :** సమాజంలో ఎన్నో ఏళ్లుగా వివక్షకు గురవుతున్న ట్రాన్స్‌జెండర్లకు తెలంగాణ సర్కార్ బాసటగా నిలుస్తోంది. వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించి.. సమాజంలో తలెత్తుకుని జీవించేం దుకు మార్గం చూపిస్తోంది. ఈక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఆయా ప్రభుత్వ విభాగాలు ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ముం దుకు వస్తున్నాయి. అలానే వారు స్వయం ఉపాధి పొందేందుకు కూడా ఆర్థిక సాయాన్ని అందిస్తున్నాయి. ఈ క్రమంలో తాజాగా రేవంత్ సర్కార్ కీలక నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో స్టేషన్‌లలో ట్రాన్స్‌జెండర్లకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చింది. ట్రాన్స్‌జెండర్లకు అన్ని రకాలుగా చేయూతనిస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం.. తాజాగా వారికి మెట్రోస్టేషన్లలో కూడా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ముందుకు వచ్చింది. దీనిలో భాగంగా ఎంపిక చేసిన మెట్రో స్టేషన్లలో 20 మంది ట్రాన్స్‌జెండర్ సిబ్బంది సోమవారం విధుల్లో చేరారు. నగరంలోని మెట్రోలో ప్రతి రోజూ సుమారు 5 లక్షల మంది ప్రయాణిస్తున్నారు. మొత్తం ప్రయాణికుల్లో 30 శాతం మంది మహిళలే ఉంటున్నారు. ఈక్రమంలో తెలంగాణ ప్రభుత్వం మెట్రోలో ప్రయాణిస్తున్న మహిళా ప్రయాణికులు భద్రతను దృష్టిలో ఉంచుకుని.. ట్రాన్స్‌జెండర్లను సెక్యూరిటీ విభాగంలో విధుల్లోకి తీసుకుంది. దీనిలో భాగంగా ఇటీవల ప్రత్యేక శిక్షణ పూర్తి చేసుకున్న 20 మంది ట్రాన్స్‌జెండర్ సిబ్బందిని. నగరంలోని పలు మెట్రోస్టేషన్లలో సెక్యూరిటీ డిపార్ట్‌మెంట్‌లో ఉద్యోగాల్లో నియమించింది. వీరు స్కానర్ కార్యకలాపాలు, స్ట్రీట్ లెవల్, కాన్‌కోర్స్ భద్రత విధులు వంటివి పర్యవేక్షిస్తారని అధికారులు తెలిపారు. ఇదిలా ఉంటే రాష్ట్రంలో ట్రాన్స్‌జెండర్ల ఆగడాలు మితిమీరుతున్నాయి. మరీ ముఖ్యంగా, గృహప్రవేశం, వివాహం వంటి శుభకార్యాల గురించి తెలిస్తే చాలు.. పదుల సంఖ్యలో ట్రాన్స్‌జెండర్లు అక్కడకు చేరుకుని.. భారీ ఎత్తున డబ్బులు డిమాండ్ చేస్తున్నారు. వారు అడిగినంత ఇవ్వకపోతే.. అసభ్య పదజాలంతో దూషించడమేకాక.. దాడులకు కూడా దిగుతున్నారు. ఈక్రమంలో కొన్ని రోజుల క్రితం ఓ నెటిజన్ ట్రాన్స్‌జెండర్ల ఆగడాల గురించి ఎక్స్ వేదికగా సీపీ సజ్జనార్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన వెంటనే స్పందించి.. ఆరోపణలు నిజమని నిర్ధారణ అయితే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ప్రపంచస్థాయి ఫిల్మ్‌సిటీ వంతారా నైట్ సఫారీ


# గ్లోబల్ సమ్మిట్‌కు విశేష స్పందన

**హైదరాబాద్ :** తెలంగాణ రైజింగ్ విజన్‌లో భాగంగా 2047 నాటికి రాష్ట్రాన్ని 3 ట్రిలి యన్ ఆర్థిక వ్యవస్థగా మార్చే లక్ష్యంతో ప్రభుత్వం వినోదం, పర్యాటకం రంగాల్లో పెట్టుబడులను ఆకర్షిస్తోంది. ఈ నేపథ్యంలో ఈ నెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీలో జరగబోయే తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు దేశ, విదేశాల నుంచి విశేష స్పందన లభిస్తోంది. బాలీవుడ్ నటుడు అజయ్ దేవ్‌గణ్ హైదరాబాద్‌లో ప్రపంచ స్థాయి ఫిల్మ్‌సిటీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వంతో ఎంవోయూ కుదుర్చుకోనున్నారు. రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన వంతారా సంస్థ యానిమల్ రెస్క్యూ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ 'వైల్డ్ లైఫ్ కన్జర్వేటరీ నైట్ సఫారీ' ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చింది. ఫుడ్ లింక్ ఎఫ్ అండ్ బి హెూల్డింగ్స్ కంపెనీ రూ.3 వేల కోట్లతో ఫ్యూచర్ సిటీలో మూడు హెూటళ్లు నిర్మించేందుకు ఒప్పందం చేసుకోనుంది. గ్లోబల్ సమ్మిట్‌కు పకడ్బందీ ఏర్పాట్లు : గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. సమ్మిట్ నిర్వహణపై సంబంధిత ఉన్నతాధికారులతో సీఎస్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రత్యేకంగా ప్రజాభవన్‌లో వార్‌రూమ్ ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని వివరించారు. రాష్ట్రంలో నిర్వహించే అతిపెద్ద సమ్మిట్?లో రాష్ట్రానికి చెందిన అన్ని శాఖలు తమ పురోగతిని వివరించేలా స్టాళ్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు.



ప్రధానంగా ప్లీనరీ, సీఎం వన్ టూ వన్ సమావేశాలు, వివిధ సంస్థలతో ఎంవోయూలు ఇందులో ప్రధానంగా ఉంటాయని వివరించారు. డిసెంబర్ 13వ తేదీ వరకు ఈ సమ్మిట్ కొనసాగుతుందని, 13న ఉప్పల్ స్టేడియంలో ఫుట్‌బాల్ మ్యాచ్‌తో ముగుస్తుందని సీఎస్ వివరించారు. గ్లోబల్ సమ్మిట్‌లో రాష్ట్ర పోలీసుల సాంకేతిక సామర్థ్యాలు, వినూత్న కార్యక్రమాలు, ప్రజల కేంద్రంగా పని చేసే వ్యవస్థలను సమర్థవంతంగా ప్రదర్శించడం ద్వారా భద్రత, రక్షణపై ప్రజల్లో విశ్వాసాన్ని మరింత పటిష్టం చేయాలని అధికారులకు స్పష్టం చేశారు.

## 66 సివిల్ జడ్జి పోస్టుల భర్తీకి నోటిఫికేషన్




**హైదరాబాద్:** తెలంగాణ రాష్ట్ర జ్యుడీషియల్ సర్వీసులో సివిల్ జడ్జిల(జూనియర్ డివిజన్) స్థాయిలో 66 పోస్టులను భర్తీ చేయడానికి ఆన్‌లైన్ పద్ధతిలో అర్హులైన వారినుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలంగాణ హైకోర్టు రిజిస్ట్రార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సివిల్ జడ్జిల(జూనియర్ డివిజన్) పోస్టులకు డిసెంబర్ 8వ తేదీ నుంచి 29వ తేదీ వరకు దరఖాస్తులను ఆన్‌లైన్ ద్వారా పంపాల్సి ఉంటుందని వెల్లడించారు. పోస్టుల పరీక్ష తేదీలు, హాల్‌టికెట్ల డౌన్‌లోడ్, కంప్యూటర్ ఆధారిత స్క్రీనింగ్ పరీక్ష తదితర వివరాలను వెబ్‌సైట్‌లో ప్రకటిస్తామని రిజిస్ట్రార్ చెప్పారు. దించాలని సూచించారు.

## కొత్త ఆరోపణలు లేవు పాత కేసులతో

# వేధించే ప్రయత్నం



**న్యూ ఢిల్లీ :** నేషనల్ హెరాల్డ్ కేసులో కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేయడంపై కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే తీవ్రంగా స్పందించారు. ఇది రాజకీయ ప్రతీకారం అని పేర్కొన్నారు. మోదీ ప్రభుత్వం, ఈడీ కలిసి కొత్త ఆరోపణలు లేక ప్రత్యర్థులను లక్ష్యంగా చేసుకుని పాత కేసులను తిరిగి తెరపైకి తీసుకువసు న్నాయని విమర్శించారు. ఈ మేరకు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. "12 ఏళ్ల తర్వాత అకస్మాత్తుగా గాంధీ కుటుంబంపై కొత్త ఎఫ్ఐఆర్ నమోదైంది. ఎందుకంటే మోదీ ప్రభుత్వం, ఈడీ వద్ద కొత్త ఆరోపణలు లేవు. వాస్తవాలు తక్కువగా ఉన్నప్పుడు నాటకీయ అంశాలు రంగంలోకి దిగాయి. రాజకీయ ప్రతీకార చర్య, పాత ఆరోపణలు తీసుకురావడం అన్నీ ప్రత్యర్థులను ప్రత్యర్థులను వేధించే ప్రయత్నం. ఇది రాజకీయ ప్రతీకార చర్య. దీనిని న్యాయవ్యవస్థ కచ్చితంగా గుర్తిస్తుందని మేం విశ్వసిస్తున్నాం" అని ఖర్గే పేర్కొన్నారు. అటు నేషనల్ హెరాల్డ్ కేసులో ఈడీ దాఖలు చేసిన చార్జిషీటును పరిగణనలోకి తీసుకునే విషయంపై దిల్లీ కోర్టు తన నిర్ణయాన్ని డిసెంబర్? 16కు వాయిదా వేసింది. నేషనల్ హెరాల్డ్ పత్రికను ప్రచురిస్తున్న అసోసియేటెడ్ జర్నలిస్ట్స్ లిమిటెడ్‌కు చెందిన సుమారు రూ.2 వేల కోట్ల విలువ చేసే ఆస్తుల్ని నిందితులు తమ హస్తగతం చేసుకున్నారని ఈడీ ఆరోపిస్తోంది. ఈ కేసులో కాంగ్రెస్ నేతలు సోనియాగాంధీ, రాహుల్ గాంధీ, మోతీలాల్ వోరా, ఆస్కార్ ఫెర్నాండెజ్, సుమన్ దూబే, శ్యామ్ పిట్రోడాలతోపాటు యంగ్ ఇండియన్ అనే ఒక ప్రైవేటు కంపెనీ కుట్రకు, మనీలాండరింగ్‌కు పాల్పడినట్టు ఈడీ ఆరోపిస్తోంది. ఈ లావాదేవీ మనీలాండరింగ్‌లో భాగమన్నది ఈడీ ప్రధాన ఆరోపణ. మనీలాండరింగ్ నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసిన ఈడీ 2021 నుంచి అధికారికంగా దర్యాప్తును ప్రారంభించింది. 2025 ఏప్రిల్ 9న మనీలాండరింగ్ నిరోధక చట్టంలోని సెక్షన్లు 3 మరియు 4 కింద చార్జిషీట్ దాఖలు చేసింది. ఈ కేసులో సోనియా గాంధీని ఏ1గా, రాహుల్ గాంధీని ఏ2గా ఈడీ చేర్చింది. కాంగ్రెస్ నాయకులు సామ్ పిట్రోడా, సుమన్ దూబే వంటి వారు కూడా నిందితులుగా ఉన్నారు.


# తెలంగాణ ఫిఫా

## – మరో రెండు ఫుట్‌బాల్ అకాడమీల ప్రకటన



**హైదరాబాద్, డిసెంబర్ 2:** భారత ఫుట్‌బాల్ చరిత్రలో ఓ సరికొత్త అధ్యాయం మొదలు కానుంది. దేశంలోనే తొలి మహిళా ఫుట్‌బాల్ అకాడమీపై మరో కీలక అడుగు ముందుకు పడనుంది. దీనికి తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ వేదిక కానుంది. ఈ నెల 8, 9న భారత్ ఫ్యూచర్ సిటీలో జరగనున్న సదస్సులో.. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు సంబంధించిన ప్రధాన భాగస్వామ్యాలను ప్రకటించడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో ఫుట్‌బాల్ క్రీడాకారుల అభివ ృద్ధికి వీలుగా రెండు కొత్త ఫుట్‌బాల్ అకాడమీలను ఏర్పాటు చేయనున్నట్లు ప్రభుత్వం ప్రకటించనుంది. ఈ అకాడమీలు ఆల్ ఇండియా ఫుట్‌బాల్ ఫెడరేషన్ , అంతర్జాతీయ ఫుట్‌బాల్ సమాఖ్య సహకారంతో ఏర్పాటు చేయనున్నారు. ఇప్పటికే హైదరాబాద్‌లో దేశంలోనే తొలి మహిళా ఫుట్‌బాల్ అకాడమీని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఈ చర్యలు తెలంగాణను క్రీడలకు ముఖ్య కేంద్రంగా మార్చడానికి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా ప్రతిభావంతులను అభివ ృద్ధి చేయడానికి, ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించడానికి దోహదపడతాయని ప్రభుత్వం భావిస్తోంది. ఈ అకాడమీల ద్వారా క్రీడాకారులకు అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా శిక్షణ లభిస్తుంది. కాగా ఇదివరకే హైదరాబాద్‌లో బాలికల కోసం భారతదేశపు మొట్టమొదటి టాలెంట్ అకాడమీని ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇప్పుడు అదనంగా రానున్న ఈ రెండు అకాడమీలు రాష్ట్రంలో ఫుట్‌బాల్ వాతావరణాన్ని మరింత పటిష్టం చేస్తాయని భావిస్తున్నారు. ఈ కీలక ప్రకటన ద్వారా తెలంగాణను క్రీడలకు ముఖ్య కేంద్రంగా మార్చడంతో పాటు, క్రీడల ద్వారా ప్రపంచ పెట్టుబడులను ఆకర్షించేందుకు కూడా ఈ సమ్మిట్ దోహదపడుతుందని ప్రభుత్వం ఆశాభావం వ్యక్తం చేసింది.

# ఎన్నికల సంస్కరణలపై వచ్చే వారంలో చర్చ



**న్యూఢిల్లీ:** పార్లమెంటు శీతాకాల సమావేశాల రెండోరోజైన మంగళవారం కూడా పార్లమెంటులో 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్' పై విస్తృత చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టంతో తలెత్తిన ప్రతిష్టంభనకు ఎట్టకేలకు తెరపడింది. కేవలం ఎస్ఐఆర్ పైనే కాకుండా ఎన్నికల సంస్కరణలపై విస్తృత చర్చకు తాము సిద్ధంగా ఉన్నట్టు కేంద్రం ఇప్పటికే స్పష్టం చేసింది. అయితే ఎస్ఐఆర్‌పై వెంటనే చర్చ జరగాలని ఉభయసభల్లోనూ విపక్షాలు పట్టుబడుతున్నాయి. చర్చకు తాము సిద్ధమేనని, అయితే గడువు పెట్టవద్దని విపక్షాలను కేంద్రం కోరింది. బీఏసీలో నిర్ణయించిన ప్రకారం 'వందే మాతరం'పై తొలుత చర్చ జరగాలని, ఆ తర్వాత అన్ని ముఖ్యమైన అంశాలపైనా చర్చించవచ్చని ప్రభుత్వం సూచించింది. ఈనెల 7వ తేదీతో వందేమాతరం గీతం 150 సంవత్సరాలు పూర్తి చేసుకుంటున్నందున దీనిపై తొలుత చర్చించేందుకే తాము ప్రాధాన్యత ఇస్తున్నట్టు వివరించింది. కాగా, ఫ్లోర్ లీడర్లతో లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా మధ్యాహ్నం 3.30 గంటలకు సమావేశం జరిపారు. వచ్చే వారంలో ఎన్నికల సంస్కరణలపై చర్చ చేపట్టందుకు కేంద్రం ఈ సమావేశంలో అంగీకరించింది. ఆ ప్రకారం ఈనెల 8వ తేదీ సోమవారంనాడు తొలుత 'వందేమాతరం'పై చర్చ జరుగుతుందని, 9–10 తేదీల్లో ఎన్నికల సంస్కరణలపై చర్చ ఉంటుందని తెలిసింది.

## చేగుంట మండలం రుక్మాపూర్ గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేసిన కంచనపల్లి నవీన్



**చేగుంట డిసెంబర్ 2 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలం స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా రుక్మాపూర్ గ్రామం నుండి భారీ ర్యాలీగా బయలుదేరి చేగుంటలో మహంకాళి అమ్మవారి దగ్గర ప్రత్యేక పూజలు చేసి అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో నామినేషన్ పత్రాన్ని దాఖలు చేసిన నవీన్, వారు మాట్లాడుతూ రుక్మాపూర్ గ్రామాని అభివృద్ధి పథంలో మరింతగా అభివృద్ధి చేసి మండలంలోనె నెంబర్ వన్ పంచాయితీ గా తీర్చిదిద్దటమే తమ కర్తవ్యమన్నారు. గ్రామ అభివృద్ధికి విశ్వాస సేవలు అందిస్తానని, గ్రామంలో ఉన్న సమస్యలను అతి తొందరలోనే తీరుస్తానని, ప్రజలకు హామీ ఇచ్చారు గ్రామ ప్రజలు యువకులు గ్రామ పెద్దలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## విద్యార్థులకు ఉపకార వేతనాలు ఇవ్వడం అభినందనీయం: మెదక్ జిల్లా విద్యాధికారి కే. విజయ



**చేగుంట డిసెంబర్ 2 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండలంలోని పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చందాయిపేటలో చావలి లక్ష్మి సుబ్రహ్మణ్యం ఫౌండేషన్ వారు అందించిన ఉపకార వేతనాలను మెదక్ జిల్లా విద్యాధికారి శ్రీమతి కె. విజయలక్ష్మి చేతుల మీదుగా పాఠశాల విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గణిత శాస్త్ర ఉపాధ్యాయుడు శ్రీనివాస్ సహకారంతో ఆరవ తరగతి నుంచి పదవ తరగతి విద్యార్థులకు(51విద్యార్థులు) లభించిన ?43,350/ రూపాయలను చెక్కుల రూపంలో అందజేయడం విద్యార్థులకు ఉపకార వేతనాలు అందించడం చాలా అభినందనీయమని, విద్యార్థులు కూడా బాగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని, పదవ తరగతిలో కూడా మంచి మార్కులు సాధించాలని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు విఠల్ రెడ్డి, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వెంకటరామిరెడ్డి గారు, జిల్లా తపస్ ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్,నర్సింలు, సలీం,వీణ,రాములు, గిరిధర్,స్వప్న, శ్రీనివాస్,బంగారయ్య,సౌజన్య,దామోదర్ యాదగిరి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శ్రీ అభయాంజనేయ స్వామి ద్వితీయ వార్షికోత్సవ ఆహ్వానం శుభ పత్రిక మాజీ డిప్యూటీ స్పీకర్ ఏం పద్మ దేవేందర్ రెడ్డి కి అందజేత.



**మెదక్ డిసెంబర్ 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**రామాయంపేట పట్టణంలోని శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంప్రతినిధిద్వితీయ వార్షికోత్సవం ఈనెల తేదీ 05-12-2025 నుండి 07-12-2025 వరకు జరగనున్నది. ఈ సందర్భంగా శ్రీ హనుమాన్ సేవా సమితి సభ్యులు మంగళవారం మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ డిప్యూటీ స్పీకర్, జిల్లా పార్టీ అధ్యక్షురాలు యం. పద్మ దేవేందర్ రెడ్డి కలసి ఆలయ ద్వితీయ వార్షికోత్సవ ఆహ్వాన శుభ పత్రికనుఅందజేశారు.శ్రీ అభయ ఆంజనేయ స్వామి ద్వితీయ వార్షికోత్సవానికి రావాల్సిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ ఉపాధ్యక్షులు లావణ్య రెడ్డి, మెదక్ మాజీ ఎంపీపీ కొత్తపల్లి కిష్టయ్య, శ్రీ హనుమాన్ సేవా సమితి సభ్యులు నాతి.భరత్ గౌడ్,కస్తూరి నవీన్, కుంట రాజు, నాతి. రాముగౌడ్, మాసుల స్వామి, చందు, హరికృష?, మల్లేశం,తదితరులు ఉన్నారు.

## మంబోజిపల్లి చెక్‌పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ మెదక్ జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు





**మెదక్ రులర్ డిసెంబర్ 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మంబోజిపల్లి చెక్‌పోస్ట్‌ను జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీల రిజిస్టర్‌ను పరిశీలించి, సిబ్బంది వాహన తనిఖీలు చేస్తున్న విధానాన్ని ప్రత్యక్షంగా గమనించారు.సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించి ప్రతి వాహనాన్ని క్షుణంగా తనిఖీ చేసి, అక్రమ నగదు%--%మద్యం రవాణాను అరికట్టాలని ఆయన సూచించారు.ఎన్నికల సందర్భంగా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు పాల్పడితే సంబంధిత వ్యక్తులపై ఎన్నికల నియమావళి ప్రకారం కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు.

# ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరుపుకోవాలి

**-మద్యం, డబ్బులు పంపిణీ చేస్తే సమాచారం అందివ్వండి**
**- గొడవలు సృష్టిస్తే కఠిన చర్యలు**
**- మెదక్ ఎస్ పి డివి శ్రీనివాస్ రావు**





**పాపన్నపేట,డిసెంబర్,2, మెదక్ టుడే న్యూస్:** ఈ నెల 11న జరుగనున్న గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని,మెదక్ ఎస్ పి శ్రీనివాస్ రావు పిలుపునిచ్చారు.మంగళవారం మండల పరిధిలోని అనంతుని కొత్తపల్లి లోని అనంత పద్మనాభ ఫంక్షన్ హాల్ లో స్థానిక సంస్థ ఎన్నికల నేపథ్యంలో సమస్యాత్మక గ్రామాలైన శాబాద్ తాండ, సిఎం తాండ, ఎల్లిపేట్, ఎల్పుగొండ గ్రామాలకు చెందిన ప్రజలకు మరియు కొత్తపల్లి, అబ్లపూర్,అన్నారం గ్రామాలకు చెందిన ప్రజలకుఎన్నికల నిబంధనలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.. ఈ అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ. ఎన్నికలలో ఎవరైనా ఎన్నిక ప్రక్రియ కోడ్ ను ఉల్లంఘించిన, అధికారుల విధులకు ఆటంకాలు కలిగించిన చట్టరీత్యా చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.గ్రామాల్లో ఎలాంటి విభేదాలు, వర్గపోరు సృష్టించకుండా కలిసిమెలిసి ఉండాలని పిలుపునిచ్చారు. ఓటు హక్కును ప్రశాంతంగా, స్వేచ్ఛగావినియోగించుకోవాలని సూచించారు.గత ఎన్నికల్లో గొడవలకు కారణమైన వారిని ఇప్పటికే బైండోవర్ చేయడం జరిగిందని, వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. తిరిగి ఇలాంటి ఘటనలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు.అభ్యర్థులు మద్యం, డబ్బులు, ప్రోత్సకాలతో ఓటర్లను మభ్యపెడితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సమాచారం అందించిన వారి పేర్లు గోప్యత తో ఉంచుతామన్నారు. ఎన్నికల లో ఎలాంటి గొడవలకు తావివ్వకుండా చూడాలని.ఎన్నికల సమయంలో కేసులు నమోదు కావడం మూలంగా భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలు కోల్పోతారని హెచ్చరించారు.ప్రతి ఒక్కరూ ఓటుహక్కునువిని యోగించుకోవాలని కోరారు.ముఖ్యంగా యువత ఎన్నికల కోడ్ ను ఉల్లంఘించి వారి జీవితాలను నాశనం చేసుకోవద్దని తెలిపారు. ప్రజలు ఇరు పార్టీల నాయకులు పోలీసులకు సహకరించాలని కోరారు. సోషల్ మీడియాలో విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు పెట్టవద్దని, అలాంటి వారిపై ప్రత్యేక నిఘా ఉందని ఎస్ పి హెచ్చరించారు. యువత అనవసర గొడవలకు వెళ్లి కేసుల్లో ఇరుక్కోకూడదని, ఒక కేసు నమోదైనా భవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు రావని సూచించారు. ఓటు వేసేటప్పుడు ప్రతి ఓటరు క్యూ లైన్‌ను కచ్చితంగా పాటించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మెదక్ డి.ఎస్.పి ప్రసన్న కుమార్, రూరల్ సీఐ జార్జ్, ఎస్బి సీఐ సందీప్ రెడ్డి, సిసిఎస్ సీఐ రాజశేఖర్ రెడ్డి, స్థానిక ఎస్ఐ సార శ్రీనివాస్ గౌడ్ వివిధ గ్రామాల నాయకులు, ప్రజలు తదితరులు ఉన్నారు.

# ముసాయిదా విత్తన బిల్లు 2025 పై అభిప్రాయ సేకరణ కలెక్టర్ రాహుల్ రాజ్





**మెదక్ డిసెంబర్ 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ముసాయిదా విత్తన బిల్లు 2025 బిల్లుపై క్షేత్రస్థాయిలో అభిప్రాయ సేకరణ కోసం మంగళవారం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన వ్యవసాయ శాఖ తెలంగాణ రైతు విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతు ఉత్పత్తి దారుల సంఘాలు విత్తన ఉత్పత్తిదారులు డీలర్లు రైతుల కు అవగాహన మరియు అభిప్రాయ సేకరణ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ రైతులకు దాన్యమైన విత్తనాలను అందిస్తూ రైతుల యొక్క పెట్టిన పెట్టుబడి తగ్గ ఆదాయం పెంపొందించే విధంగా చట్టాల రూపకల్పనలో ఇటు రైతులకు అటు వ్యాపారులకు లాభం చేకూరే విధంగా సమతూకంగా ఎలాంటి కల్తీ విత్తనాలు విక్రయాలు లేకుండా, విత్తన ఉత్పత్తిదారులు నాణ్యమైన విత్తనాలను తయారు చేస్తూ రైతులకు అందించాలని లైసెన్స్ కలిగిన డీలర్ల ద్వారా మాత్రమే విత్తనాలను కొనుగోలు చేయాలని కొనుగోలు చేసిన ప్రతి విత్తనానికి బిల్లు తీసుకోవాలని రైతులకు సూచించారు అదేవిధంగా పాత విత్తన చట్టం మరియు విత్తన నియంత్రణ చట్టం లో ఉన్న లోపాలను సవరిస్తూ క్షేత్రస్థాయిలో రైతులకు ఉపయోగపడే విధంగా మరియు ఇతర భాగస్వాములకు లబ్ధి చేకూరే విధంగా ఈ నూతన ముసాయిదా విత్తన చట్టం 2025 పై అవగాహన కల్పిస్తూ క్షేత్రస్థాయిలో సమర్థవంతమైన సలహాలను స్వీకరించి కేంద్ర వ్యవసాయ శాఖ వెబ్సైట్ నందు ఈనెల 11వ తేదీలోపు వారి సూచనలను సలహాలను పొందుపరచాలని సూచించారు ముఖ్యంగా విత్తన చట్టం 1966, విత్తన నియంత్రణ చట్టం 1985 లకు మరియు కొత్తగా ప్రవేశపెట్టబడిన ముసాయిదా విత్తన చట్టం 2025 కు గల తేడాలను వివరించడం జరిగింది ముఖ్యంగా గత కాలానికి అనుగుణంగా ఏర్పర్చినటువంటి విత్తన చట్టం మరియు విత్తన నియంత్రణ చట్టం లో పంటల రకాల నమోదు, విత్తల ధ్రువీకరణ, లైసెన్సు దందు లైసెన్స్ రద్దు రకాల చేర్పు, నోటిపై చేసిన లకాలపై మాత్రమే నియంత్రణ తోటిపై చేయాలి రకాలపై ఎలాంటి నియతుల లేకపోవడం శిక్షలు ప్రభావతంగా లేకపోవడం విత్తన నియంతరకు ఎలాంటి నిబంధన లేకపోవడం మోసపూరిత మరియు దాసిరకం నాణ్యత విత్తనాల పట్ల రైతుకు నష్టం జరిగిన సందర్భలో పరిహారం చెల్లించే నిబంధన లేకపోవడం వల్ల రైతుకు ఆర్థిక నష్టం తో పాటుగా కల్తీ విత్తనదారుల పై తీవ్ర స్థాయిలో శిక్షలు లేకపోవడం వల్ల కల్తీ విత్తనాల విక్రయాలు ఎక్కువ అవుతుందో నేపథ్యంలో ముసాయిదా విత్తన చట్టం 2025లో విత్తనాలు మరియు వాటి బాధ్యత నియంత్రించడం రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉంచేలా ఏర్పాటు చేయడం నకిలీ మరియు దాసిరకాల విత్తనాల విక్రయాల అరికట్టడం రైతుల హక్కులను పరిరక్షిస్తూ విత్తన దిగువతులను స్వేచ్ఛీకేరించడం అదేవిధంగా విత్తన ఉత్పత్తిదారులకు స్వేచ్ఛాయేు తంగా వ్యాపారం చేసుకునే విధంగా అవసరమైన కఠిన నియమ నియమాలను నిబంధన భారాన్ని తగ్గించడం తప్పులకు మరియు ఉల్లంఘనలకు సమర్థవంతమైన శిక్షణ అమలు చేయడం వంటి అంశాలపై అన్ని భాగస్వామ్యుల యొక్క సూచనలను సలహాలను స్వీకరించే ఉద్దేశంతో ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా ఈ దూతల ముసాయిదా విత్తన చట్టం 2025లో 10 అధ్యాయాలు 48 సెక్షన్లు పొందుపరచడం జరిగింది వీటి ద్వారా కేంద్ర విత్తన కమిటీల ఏర్పాటు ఇతర కమిటీల విధులు విత్తన రకాల నమోదుకు సంబంధించిన నిబంధనలు విత్తన ఉత్పత్తి దారులు విత్తన ప్రాసెసింగ్ యూనిట్లు విత్తన వ్యాపారులు పంపిణీదారులు మరియు నర్సరీల నమోదు విత్తనవిక్రయ నియంత్రణ మరియు విత్తన ధ్రువీకరణ సమీక్ష మరియు అప్పిలు విత్తన విశ్లేషణ విత్తన పరీక్ష విత్తనాల దిగుమతి దేరాలు మరియు శిక్ష వడ్డీవి పొందుపరచడం సుదీరంగా వివరించడం జరిగింది

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీ నగేష్ జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ప్రతాప్ సింగ్, ఈఈ ఇరిగేషన్ శ్రీనివాస రావు ఇతర అధికారులు రైతులు పాల్గొన్నారు

# ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ అవగాహన కార్యక్రమంలో మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు





**మెదక్ డిసెంబర్ 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** మెదక్ జిల్లా పోలీస్ కార్యాలయంలో మంగళవారం తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రారంభమైన ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ సైబర్ క్రైమ్ అవగాహన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. జిల్లా ఎస్పీ డి. వి. శ్రీనివాస రావు, ఐపీఎస్ గారి పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో 150 మంది విద్యార్థులు మరియు 50 మంది సీనియర్ సిటిజన్స్ పాల్గొని సైబర్ నేరాలతో సంబంధమైన వివిధ ప్రమాదాలపై అవగాహన పొందారు. అవగాహన సదస్సులో మాట్లాడిన జిల్లా ఎస్పీ గారు, సైబర్ నేరగాళు కొత్త పద్ధతులతో ప్రజలను మోసం చేస్తున్న నేపథ్యంలో, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. ముఖ్యంగా ఇటీవల పెరుగుతున్న డిజిటల్ అరెస్ట్, పోలీ సుల పేరుతో బెదిరింపులు, కస్టమ్స్/కోరియర్ మోసాలు, బ్యాంక్ అప్‌డేట్ పేరుతో అడగడం వంటి స్కామ్‌లకు లొంగవద్దని హెచ్చరించారు.ఎస్పీ గారు మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారం, పాస్‌వర్డ్‌లు, బ్యాంక్ ఖాతా నంబర్లు, డెబిట్/క్రెడిట్ కార్డు వివరాలను ఎలాంటి పరిస్థితుల్లోనూ ఎవరికీ ఇవ్వొద్దని తెలిపారు.ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్ కార్యక్రమం 6 వారాల పాటు జిల్లా వ్యాప్తంగా నిర్వహించ బడుతుందని తెలిపారు.అపరిచిత లింక్‌లు, అనుమా నాస్పద మెసేజ్‌లు, తెలియని ఈమెయిల్ అటాచ్ మెంట్‌లను క్లిక్ చేయకూడదని తెలిపారు.డిజిటల్ అరెస్టు అని బెదిరించడం పూర్తిస్థాయి మోసమని, చట్టం ప్రకారం అరెస్టు విధానాలు స్పష్టంగా ఉంటాయని, ఫోన్ ద్వారా ఎవరూ అరెస్ట్ చేయలేరని వివరించారు.డబ్బును బదిలీ చేయమని ఒత్తిడి చేసే కాల్స్, వీడియో కాల్ ద్వారా భయపెట్టి డబ్బు దోచుకునే కొత్త పద్ధతుల ను కూడా విద్యార్థులకు వివరించారు.మోసానికి గురైన ట్లు అనిపించిన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 నెంబర్‌కు కాల్ చేయా లని, అలాగే ఇన్ పోర్టల్ ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయాలని సూచించారు. గోల్డెన్ అవర్ ఇచ్చే ఫిర్యాదుల ద్వారా ఆర్థిక నష్టాన్ని తగ్గించుకోవచ్చని తెలియజేశారు. కార్యక్రమంలో మెదక్ అదనపు ఎస్పీ ఎస్ మహేందర్, డియస్పి లు సుభాష్ చంద్ర బోస్, నరేందర్ గౌడ్, ప్రసన్న కుమార్, డీగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఉస్సేన్, డీగ్రీ కళాశాల అధ్యాపకులు, సీనియర్ సిటిజెన్స్, విద్యార్థులు ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పార్టీలో కష్టపడిన ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉంటుంది జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయ గౌడ్ అన్నారు



కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు గుర్తించి డీసీసీ అధ్యక్ష పదవి

**మెదక్ డిసెంబర్ 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి** కాంగ్రెస్ పార్టీలో కష్టపడిన ప్రతిఒక్కరికి గుర్తింపు ఉంటుందని డీసీసీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అన్నారు. మంగళ వారం హైదరాబాద్ లో రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి, ఏ ఐ సీ సీ ఇంచార్జి మీనాక్షి నటరాజ్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్ ల అధ్యక్షతన గాంధీ భవన్ లో డీసీసీ అధ్యక్షుల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో డీసీసీ అధ్యక్షుడి గా నియామకపత్రం అందుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పని చేస్తే తప్పక అవకాశాలు లభిస్తాయని చెప్పారు. ఏళ్లుగా దక్కడం పై సంతోషం వ్యక్తం చేశారు. జిల్లాలో జరుగుతున్న గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యుల గెలుపుకు నేతలు కృషి చేయాలని సీఎంతో పాటు ఏ ఐ సీ సీ ఇంచార్జి తో పాటు పీసీసీ అధ్యక్షుడు చెప్పారన్నారు. మెదక్ జిల్లాలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు గెలిచే విధంగా తాము కృషి చేస్తామని హామీ ఇచ్చినట్టు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో కార్యకర్త నుంచి మంత్రుల స్థాయి కి ఎదిగిన వారు ఎందరో ఉన్నారని, వారిని ఆదర్శంగా తీసుకోవాలని అధిష్టానం దిశ నిర్దేశం చేసిందన్నారు.

# నర్సింగ్ విద్యార్థినిపై కెమికల్ దాడి - హనుమకొండ జిల్లాలో కలకలం



**హనుమకొండ జిల్లా :** ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న ఓ నర్సింగ్ కళాశాల విద్యార్థిని కాళ్లపై అకస్మాత్తుగా గుర్తు తెలియని రసాయనం పడి గాయాలైన ఘటన హనుమకొండ జిల్లా కాజీపేట సమీపంలోని కడిపికొండ ప్రాంతంలో సోమవారం సాయంత్రం చోటుచేసుకుంది. జనగామ జిల్లా జఫర్‌గడ్ మండలానికి చెందిన విద్యార్థిని తన అమ్మమ్మ వద్ద ఉంటోంది. ఈ విద్యార్థిని హనుమకొండలోని ఓ ప్రైవేటు నర్సింగ్ కళాశాలలో బీఎస్సీ రెండో సంవత్సరం చదువుతోంది. రోజూ బస్సులో కళాశాలకు వెళ్లే విద్యార్థిని, సోమవారం తన స్కూటీపై వెళ్లి, అక్కడి నుంచి తిరిగి అమ్మమ్మ ఇంటికి తిరుగు ప్రయాణమైంది.కాలు భాగంలో గాయం : కడిపికొండ మీదుగా ప్రయాణిస్తున్న సమయంలో గ్రామ పంచాయతీ పాత భవనం వద్దకు రాగానే కాళ్లపై ఏదో పడినట్లుగా ఆమెకు అనిపించింది. ఆగి చూసుకోగా మొదట చల్లగా, ఆ తర్వాత కాళ్లపై మంటగా అనిపించింది. చుట్టుపక్కలవారు ఇచ్చిన సమాచారంతో పోలీసులు ఘటనా స్థలికి చేరుకుని ఆమెను 108 వాహనంలో ఎంజీఎం ఆసుపత్రికి సదరు వ్యక్తి విద్యార్థిని ఏ మార్గంలో ప్రయాణిస్తుందనే సమాచారాన్ని మరో వ్యక్తికి మొబైల్? ఫోన్లో చేరవేసినట్లుగా అనుమానిస్తున్నారు. ఈ క్రమంలోనే ఎదురుగా మరో వాహనంపై వచ్చిన ముగ్గురు యువకుల్లో ఇద్దరు వాహనం ఆపి విద్యార్థిపై రసాయనం చల్లినట్లుగా కూడా స్థానికంగా ప్రచారం జరుగుతోంది. విద్యార్థిని హెల్మెట్? ధరించడంతో తల భాగంలో మాత్రం ఎలాంటి గాయం కాలేదంటున్నారు. యాసిడ్ దాడిగా ప్రచారం జరగటంతో స్థానికంగా తీవ్ర కలకలం రేగింది.

# సిద్దిపేట జిల్లా లో బీఆర్ఎస్‌లోకి వలసల వెల్లువ కాంగ్రెస్, బీఎస్పీ ఖాళీ



**సిద్దిపేట జిల్లా :** కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ, కేసీఆర్ అభివృద్ధి పాలనను కోరుకుంటూ సిద్దిపేట జిల్లాలో బీఆర్ఎస్ పార్టీలోకి వలసలు కొనసాగుతున్నాయి. కుకునూరుపల్లి, గజ్వేల్, జగదేవ్‌పూర్ మండలాలకు చెందిన కాంగ్రెస్, బీఎస్పీ పార్టీల కీలక నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు గజ్వేల్‌లో మాజీ మంత్రి హరీశ్ రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి హరీశ్ రావు గులాబీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. అవ్వ తాతలకు నెలకు 4 వేల పెన్షన్ ఇస్తామని బాండ్లు రాసిచ్చి, అధికారంలోకి వచ్చాక మొండిచేయి చూపారని విమర్శించారు. రైతుల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. యాసంగి రైతుబంధు పడలేదని, 2 లక్షల రుణమాఫీ సగం మందికి కూడా పూర్తి కాలేదని.. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి అన్ని వర్గాల ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం గోస పెడుతుందని మండిపడ్డారు. ఎన్నికలప్పుడు కాంగ్రెస్ నాయకులు ఆర్భాటంగా ఆడబిడ్డ పెళ్లికి లక్ష రూపాయలతో పాటు తులం బంగారం ఇస్తామని చెప్పారని హరీశ్‌రావు గుర్తుచేశారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయిందని.. ఒక్కరికైనా తులం బంగారం ఇచ్చారా? అని ప్రశ్నించారు. కొత్తవి దేవుడెరుగు, ఉన్న కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను కూడా నెలల తరబడి పెండింగ్ లో పెట్టి పేదల పెళ్లిళ్లకు సాయం చేయడంలో పూర్తిగా విఫలమయ్యారని మండిపడ్డారు.గతంలో సర్పంచ్‌లు చేసిన పనులకు బిల్లులు ఆపివేసి వారిని తీవ్ర ఇబ్బందులకు గురిచేశారని తెలిపారు. బిల్లులు ఇవ్వాలని అడిగిన పాపానికి సర్పంచ్‌లను కాంగ్రెస్ ప్రభుత్వం జైలు పాలు చేసిందని పేర్కొన్నారు. సర్పంచ్‌ల పదవీ కాలం ముగిసినా ఎన్నికలు నిర్వహించకుండా, ప్రత్యేక అధికారుల పాలన తెచ్చి గ్రామాలను ఆగం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు తప్పవు



**రాయపోల్, డిసెంబర్ 02 :** గ్రామపంచాయతీ ఎన్నికల్లో నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని తొగుట సీఐ లతీఫ్ అన్నారు. మంగళవారం సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలోని రాంసాగర్, వడ్డేపల్లితోపాటు పలు గ్రామాల్లో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడంలో ప్రజలకు పూర్తి భరోసా కల్పించడానికే గ్రామంలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించడం జరుగుతుందన్నారు.ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావు లేకుండా ప్రజలు నిర్భయంగా పోలింగ్‌లో పాల్గొనాలని తెలిపారు. ఎన్నికల నియమావళిని ప్రతీ ఒక్కరూ ఖచ్చితంగా పాటించాలన్నారు. ఎలాంటి ప్రలోభాలు, బెదిరింపులకు పాల్పడరాదని ప్రజలను హెచ్చరించడమైనది. ఎవరైనా ఎన్నికల ప్రచారంలో భాగంగా ఏదైనా ర్యాలీ లేదా బహిరంగ సభ నిర్వహించాలంటే తప్పనిసరిగా సంబంధిత మండల తహసీల్దార్, పోలీస్ వారి నుండి ముందస్తు అనుమతి తీసుకోవాలన్నారు.

# చేగుంట నామినేషన్ల ప్రక్రియను పరిశీలించిన ఎన్నిక జనరల్ అబ్జర్వర్ భారతి



**చేగుంట డిసెంబర్ 2 మెదక్ టుడే న్యూస్** చేగుంట మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియను రాష్ట్ర ఎన్నికల అబ్జర్వర్ భారతి లోక్ వతి నాయక్ పరిశీలించారు మంగళవారం రోజున చేగుంటలో జరుగుతున్న నామినేషన్ల ప్రక్రియను ఏ విధంగా జరుగుతుంది పరిశీలించింది స్థానిక అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తూప్రాన్ ఆర్డిఓ జయచంద్ర రెడ్డి, చేగుంటతాసిల్దార్ శివప్రసాద్,డిప్యూటీ తాసిల్దార్ శ్రీకాంత్, ఎంపీడీవో చిన్నారెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్

## - బీఆర్ఎస్ పార్టీలో చేరిన నిజాంపేట కాంగ్రెస్ నాయకుడు వెల్దుర్తి శ్రీకాంత్ గౌడ్.



**మెదక్ డిసెంబర్ 2 మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి**
శ్రీకాంత్ గౌడ్ కు గులాబీ గులాభి కండువా వేసి పార్టీలో ఆహ్వానించిన మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే ఏం పద్మ దేవేందర్ రెడ్డి. స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పల్లెపల్లెనా గులాభి జెండా రెపరెలాడుతుందని మెదక్ మాజీ ఎమ్మెల్యే. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు యం. పద్మదేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం మెదక్ జిల్లా రామాయంపేట బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నిజాంపేట మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు వెల్దుర్తి శ్రీకాంత్గౌడ్ బీఆర్ఎస్ పార్టీలో చేరారు. శ్రీకాంత్ గౌడ్ గులాభి కండువా వేసి బీఆర్ఎస్ పార్టీలోకి ఆహ్వానించిన పద్మదేవేందర్ రెడ్డి. అనంతరం పద్మదేవేందర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం బీఆర్ఎస్ పార్టీలోనే పదేండ్ల కాలంలో రాష్ట్రం అభివృద్ధి దశలో ఉందన్నారు. పల్లె పల్లెనా అధినేత కేసీఆర్ నిధులతో అభివృద్ధి జరిగిందన్నారు. అభివృద్ధి అంటేనే బీఆర్ఎస్ పార్టీ కేసీఆర్ అని అన్నారు. కాంగ్రెస్. పార్టీ వచ్చి రెండున్నరేండ్లు కావస్తున్న ఇప్పటి వరకు ఒక్క పైసా కూడా గ్రామీణ ప్రాంతాలకు అందలేదన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయదుందుబి మోగిస్తుందన్నారు. కాంగ్రెస్ సర్కార్ ఆరు గ్యారంటీల పేరిట ప్రజలను బురిడి కొట్టి అధికారంలోకి వచ్చిందన్నారు. ఆరు గ్యారంటీల్లో ఇప్పటికి ఒక్క గ్యారంటీ కూడా సరిగా అమ్మలు కాలేదన్నారు.కాంగ్రెస్ ను నమ్మి మరోసారి మోసపోవద్దని పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు సమన్వయంతో ముందుకు సాగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నిజాంపేట్ పిఎసిఎస్ చైర్మన్ బాపురెడ్డి, నిజాంపేట్ పట్టణ పార్టీ అధ్యక్షులు చల్మెటి. నాగరాజు, మాజీ కోఆప్షన్ సభ్యులు అబ్దుల్ అజిజ్, మాజీ సర్పంచ్ తిరుమల్ గౌడ్,నాయకులు రామ గౌడ్, రంజిత్ గౌడ్, మావురం. రాజు తదితరులు ఉన్నారు.

# చేగుంట గ్రామ సర్పంచ్ గా నామినేషన్ వేసిన రైస్ ఉన్నిసా బేగం





**చేగుంట డిసెంబర్ 2 మెదక్ టుడే న్యూస్**
చేగుంట స్థానిక సంస్థలు ఎన్నికల భాగంగా ఇంటి ఇంటి నుండి భారీ ర్యాలీగా బయలుదేరి చేగుంట ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటు చేసిన కౌంటర్ వద్ద ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాన్ని దాఖలు చేసిన రైస్ ఉన్నిసా బేగం. వారికి మద్దతుగా తాడెం వెంగళరావు ర్యాలీలో పాల్గొన్నారు. రైస్ ఉన్నిసా బేగం అనంతరం వారు మాట్లాడుతూ చేగుంట గ్రామాని అభివృద్ధి పథంలో ముందు చేగుంట గ్రామాన్ని మరింతగా అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే నెంబర్ వన్ గ్రామ పంచాయితీ గా తీర్చిదిద్దటమే తమ లక్ష్యం అన్నారు .గ్రామ అభివృద్ధికి విశ్వాస సేవలు అందిస్తానని, గ్రామంలో ఉన్న ప్రధాన సమస్యలను అతి తొందరలోనే తీరుస్తానని, గ్రామం లో ఉన్న యువతకు, ఉపాధి సౌకర్యాలు కల్పిస్తానని ప్రజలకు హామీ ఇచ్చారు గ్రామ ప్రజలతో కలిసి నామినేషన్ అభ్యర్థి రైస్ ఉన్నీసా బేగం, గ్రామ ప్రజలతో కలసి నామినేషన్ వేయడం జరిగింది

# పంతం నెగ్గించుకున్న రాజగోపాల్ రెడ్డి ఊరి బయటే మద్యం దుకాణాలు



**మునుగోడు :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి.. నిత్యం ఏదో ఒక అంశం మీద స్పందిస్తూ వార్తల్లో నిలుస్తుం టారు. ఈక్ర మంలో గతంలో మద్యం దుకాణాల టెండర్ల ప్రక్రియ సంద ర్భంగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేసిన సంగతి తెలిసిందే. వైన్ షాపులు దక్కించుకున్న వారు.. గ్రామానికి చివర మద్యం దుకాణాలు ఏర్పాటు చేయాలని.. అలానే ఉదయం నుంచే వైన్స్ తెరవద్దని.. మధ్యాహ్నం ఒంటి గంట తర్వాతే మద్యం అమ్మకాలు ప్రారంభించాలని సూచి ంచారు. దీనితో పాటుగా.. అసలు పర్మిట్ రూములకు అనుమతి ఇవ్వొద్దని.. ఒకవేళ ఇవ్వా ల్సి వస్తే.. సాయంత్రం ఆరు గంటల తర్వాతే వాటిల్లోకి అనుమతివ్వాలని సూచించిన సంగతి తెలిసి ందే. దీనిపై అప్పట్లో పెద్ద గందరగోళమే చెలరేగింది. కానీ ఈ అంశంలో రాజగోపాల్ రెడ్డి తన మాట నెగ్గించుకున్నారు. మద్యం షాపుల నిర్వహణలో ఆయన సూచనలు అమలు చేస్తున్నారు దుకాణాదారులు. మునుగోడు నియోజకవర్గంలో మద్యం దుకాణాలు దక్కించుకున్న వైన్స్ యజమానులు.. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సూచన మేరకు ఊరి బయటే మద్యం దుకాణాలను ఏర్పాటు చేశారు. అలానే ప్రతి రోజు మధ్యాహ్నం ఒంటిగంట తర్వాతే మద్యం విక్రయాలు మొదలుపెడుతున్నారు. సాయంత్రం 6 గంటలకు పర్మిట్‌రూంలోకి అనుమతి ఇస్తున్నారు. దీంతో ఎమ్మెల్యే రాజగో పాల్ రెడ్డి తన మాట నెగ్గించుకున్నారని కామెంట్ చేస్తున్నారు స్థానికులు. అన్ని గ్రామాల్లో ఇదే అనుసరిస్తే.. చాలా బాగుం టుందని అభిప్రాయపడుతున్నారు.మద్యం దుకాణాలకు దరఖాస్తు చేసుకునే సమయంలోనే ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. మునుగోడు నియోజకవర్గంలోని మద్యం దుకాణాల యజమానులతో కీలక భేటీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మద్యం షాపు ఓన ర్స్‌కు కీలక సూచనలు చేశారు. బెల్ట్ షాపులు నిర్వహించొద్దని, సిండికేట్ ఏర్పడకూడదని.. ఊరి చివరే మద్యం అమ్మకా లు జరపాలని.. అలానే పర్మిట్‌రూంలకు పర్మిషన్ ఇవ్వొద్దని ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి వారికి సూచించిన సంగతి తెలిసిందే.అనంతరం మద్యం దుకాణాలు దక్కించుకున్న యజమానులతో ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి.. హైదరాబాద్‌లోని తన నివాసంలో ప్రత్యేక భేటీ నిర్వహించారు. ఆయన పెట్టిన కండీషన్లకు మద్యం దుకాణాదారులు, వ్యాపారులు ఆమోదం తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో ఊరి బయటే మద్యం షాపులను ఏర్పాటు చేయగా.. తాజాగా సోమవారం వాటిని ప్రారంభించారు. అలానే ఎమ్మెల్యే సూచించనట్లుగానే మధ్యాహ్నం ఒంటి గంట తర్వాతనే మద్యం విక్రయాలు ప్రారంభించారు. దీనిపై స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలోని ఆ 5 పంచాయతీలు, 133 వార్డుల్లో సర్పంచ్ ఎన్నికలు లేనట్లే




**హైదరాబాద్, 2 డిసెంబర్:** తెలంగాణ పంచాయతీ ఎన్నికల హడావుడి మొదలైంది. ఈక్రమ ంలో తొలి విడత పంచాయతీలకు సంబంధించి నామినేషన్ల పర్వం ముగిసింది. ఇక తొలి విడతలో భాగంగా 4,236 పంచా యతీలకు, 37, 179 వార్డులకు ఎన్నికలు నిర్వహించనున్నారు. వీటికి సంబంధించి నామినేషన్ల పర్వ ముగిసింది. ఈ క్రమంలో తొలి విడతలో భాగంగా 5 పంచాయతీలకు, 133 వార్డులకు ఎన్నికలు జరిగే అవకాశం లేదని తెలుస్తోంది. కారణం ఇక్కడ నామినేషన్లు వేయలేదు.తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించి రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక వివరాలు వెల్లడించింది. తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో 5 సర్పంచ్ స్థానాలకు ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని ఎస్ఈసీ తెలిపింది. అలాగే 133 వార్డుల్లోనూ పోటీకి ఎవరూ ముందుకు రాలేదని.. ఒక్క నామినేషన్ దాఖలు కాలేదని అధికారులు తెలిపారు. రాష్ట్రంలోని మొత్తం 37, 440 వార్డులకు గాను 133 మినహా మిగతా 37,179 స్థానాలకు.. 85,428 మంది నామి నేషన్లు వేశారుతొలి విడత పంచాయతీ ఎన్నికల్లో 4,236 పంచాయతీల్లో.. 5 మినహా మిగతా 4,231 సర్పంచ్ స్థానాలకు గాను 22,330 మంది నామినేషన్లు వేశారు. ఇదిలా ఉంటే.. 129 సర్పంచ్ స్థానాలకు ఒక్కొక్కరే నామినేషన్లు వేయడంతో అవి ఏకగ్రీవం కానున్నాయి. నామినేషన్ల పరిశీలన పూర్తయిన తర్వాత ఈ వివరాలను ఎన్నికల సంఘం ప్రకటించింది.ఈ నెల 3వ తేదీ వరకు నామినేషన్లు ఉపసంహరించుకోవడానికి గడువు ఉంది. అలానే రెండో విడత ఎన్నికలకు నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ కొనసాగుతోంది. మంగళవారంతో ఈ గడువు ముగియనుంది. ఇక తొలి విడత పంచాయతీ ఎన్నికల్లో 129 సర్పంచి స్థానాలకు ఒక్కొక్కరే నామినేషన్లు దాఖలు చేశారు. నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ఏకగ్రీవాల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందంటున్నారు అధికారులు.సర్పంచ్ పదవికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలైన పంచాయతీల విషయానికి వస్తే.. ఆదిలాబాద్ జిల్లా అత్యధిక ఏకగ్రీవాలతో ప్రథమ స్థానంలో ఉంది. ఆదిలాబాద్ జిల్లాలో ఏకంగా 30 చోట్ల ఒక్కొక్కరే నామినేషన్లు వేశారు. ఆ తర్వాత స్థానాల్లో వికారాబాద్ (16), నిర్మల్ (9), కుమురం భీం ఆసిఫాబాద్, మెదక్, నారాయణపేట, సిద్ధిపేట, నిజామాబాద్ 6 చొప్పున ఉన్నాయి. ఇక కామారెడ్డి, రాజన్న సిరిసిల్ల, జనగామ జిల్లాల్లో 5 చొప్పున ఏకగ్రీవాలయ్యాయి. ఆ తర్వాత ఖమ్మం, రంగారెడ్డి (4), నాగర్ కర్నూల్, భద్రాద్రి కొత్తగూడెం, వనపర్తి (3), వరంగల్, మంచిర్యాల, మహబూబ్‌నగర్, సంగారెడ్డి, (2), ఉమ్మడి వరంగల్‌లోని గ్రామాలు, జగిత్యాలఒక్కొక్కటి చొప్పున ఏకగ్రీవం అయ్యాయి.

# ఆర్టీసీకి చెల్లించాల్సిన 2072 కోట్లు తక్షణమే చెల్లించాలి




ఆర్టీసీని కాంగ్రెస్ ప్రభుత్వం మరింత అప్పుల ఊబిలోకి నెట్టివేస్తోందని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాబు, ఈదురు వెంకన్న ఆరోపించారు. మహాలక్ష్మి పథకంలో భాగంగా జారీ చేసిన జీరో టికెట్లకు సంబంధించి ప్రతి నెల రూ.350 కోట్లు ఆర్టీసీకి చెల్లిస్తామని హామీ ఇచ్చి, ప్రతి నెల అరకొర నిధులను విడుదల చేస్తున్నారని మండిపడ్డారు.ఆర్టీసీలో రెండేండ్లుగా మహాలక్ష్మి పథకం విజయవంతంగా అమలు జరుగుతోందని ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు తెలిపారు. దీనికి సంబంధించి ఆర్టీసీకి రాష్ట్ర ప్రభుత్వం రూ. 8,700 కోట్లు ఇవ్వాల్సి ఉండగా, కేవలం 6,620 కోట్లే విడుదల చేసి మొత్తం చెల్లించినట్లుగా ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటోందని విమర్శించారు. కానీ ఆర్టీసీకి చెల్లించాల్సిన సొమ్ము సుమారు 2,072 కోట్లు ఇవ్వకుండా, ఆ భారాన్ని ఆర్టీసీ మీదనే ప్రభుత్వం రుద్ది చేతులు దులుపుకోవడం సమంజసం కాదని అన్నారు. అలాగే ఆర్టీసి ఉద్యోగులకు చెల్లించాల్సిన 2017 వేతన సవరణ బకాయిలు.. 2021, 2025 వేతన సవరణలు అమలుకు నోచుకోవడం లేదని తెలిపారు. ఆర్టీసీకి బకాయి పడ్డ డబ్బులను వెంటనే విడుదల చేసి ఇచ్చిన మాట నిలుపుకోవాలని కోరారు.మహాలక్ష్మి పథకం అమలు సజావుగా అవుతున్నదని సంబరాలు చేసుకుంటున్న ప్రభుత్వం.. పథకానికి అవసరమయ్యే బస్సులను సమకూర్చడంలో, సిబ్బందిని నియమించడంలో, ఈ పథకం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను నివారించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఆర్టీసీలో రిటైర్ అయిన ఉద్యోగులు క్రెడిట్ కో-ఆపరేటివ్ సొసైటీలో పొదుపు చేసుకున్న మొత్తాలకు చెల్లించాల్సిన వడ్డీ 15 నెలలుగా చెల్లించకపోవడం వలన కార్మికులు అనేక ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం ఆర్టీసీపై సవతి ప్రేమను విడనాడి తక్షణమే 2,072 కోట్ల రూపాయలను విడుదల చేసి ప్రభుత్వం చిత్తశుద్ధి చాటుకోవాలన్నారు.

# మామధ్య వివాదాలు లేవు, కలిసి పనిచేస్తున్నాం సిద్ధరామయ్య క్లారిటీ

**బెంగళూరు:** కర్ణాటక ముఖ్యమంత్రి ఎస్.సిద్ధరామయ్య, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ మంగళవారంనాడు కలిసి బ్రేక్‌ఫాస్ట్ చేశారు. డీకే శివకుమార్ ఆహ్వానం మేరకు ఆయన నివాసానికి సీఎం వెళ్లారు. నాయకత్వ మార్పుపై అందరిలోనూ గందరగోళం నెలకొన్న నేపథ్యంలో సిద్ధరామయ్య ఇటీవల తన నివాసంలో డీకేకు బ్రేక్‌ఫాస్ట్ ఇచ్చారు. రెండో రౌండ్ బ్రేక్‌ఫాస్ట్ చర్చలు ఈసారి డీకే నివాసంలో జరిగాయి. అనంతరం ఇరువురు నేతలూ ఐక్యతా సందేశాన్ని చాటుతూ మీడియా ముందుకు వచ్చారు. సమావేశం వివరాలను వెల్లడించారు. ప్రభుత్వంలోని నేతలంతా ఐక్యంగా ఉన్నామని, 2028 అసెంబ్లీ ఎన్నికలను కలిసికట్టుగా ఎదుర్కొంటామని సిద్ధరామయ్య తెలిపారు. శివకుమార్‌తో విభేదాలు ఉన్నాయనే ఆరోపణలపై స్పందిస్తూ, తమ మధ్య ఎలాంటి వివాదాలు లేవని, తాము కలిసికట్టుగానే ప్రభుత్వాన్ని నడుపుతామని చెప్పారు. అసెంబ్లీలో బీజేపీ అవిశ్వాస తీర్మానం ప్రవేశపెడితే దానిని బలంగా



ఎదుర్కొంటామని మరో ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.కాగా, ముఖ్యమంత్రికి తన నివాసంలో బ్రేక్‌ఫాస్ట్ ఇచ్చానని, రాష్ట్రానికి సుపరిపాలన అందించడడానికి తాము కట్టుబడి ఉన్నామని, రాష్ట్రాభివృద్ధి విజన్‌ను కాంగ్రెస్ కొనసాగిస్తుందని డీకే శివకుమర్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపారు. రొటోనషనల్ పద్ధతిలో డీకే శివకుమార్‌కు ముఖ్యమంత్రి పగ్గాలు అప్పగించాలని ఆయన వర్గీయులు డిమాండ్ చేస్తున్నారు. అధిష్ఠానంపై ఒత్తిడి తెచ్చేందుకు పలువురు ఎమ్మెల్యేలు ఇటీవల ఢిల్లీకి కూడా వెళ్లారు. అయితే తాను ఎమ్మెల్యేలను ఎవరినీ ఢిల్లీకి పంపలేదని, మంత్రివర్గ విస్తరణ జరిగే అవకాశాలున్నందున మంత్రి పదవుల కోసం వెళ్లి ఉండవచ్చుని డీకే ఇటీవల తెలిపారు. నాయకత్వ మార్పుపై అధిష్ఠానం ఎలాంటి నిర్ణయం తీసుకున్నా తాము కట్టుబడి ఉంటామని సిద్ధరామయ్య, డీకే ప్రకటించారు. ఈ నేపథ్యంలో ముందుగా ఇరువురు నేతలు కలిసి చర్చించుకోవాలని, ఐక్యతా సందేశాన్ని ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని కాంగ్రెస్ అధిష్ఠానం వారికి సూచించింది.

# పార్లమెంట్లో 'సంచార్ సాథీ' రగడ దేశ ప్రజల ప్రైవసీపై దాడి అంటూ విపక్షాల నిరసన

**ఢిల్లీ, నవంబర్ 2:** 'సంచార్ సాథీ' అంశం హస్తినతోపాటు, దేశవ్యాప్తంగా హాట్ టాపిక్ అయింది. దేశంలో విక్రయించే అన్ని కొత్త స్మార్ట్‌ఫోన్‌లలో సంచార్ సాథీ యాప్‌ను ప్రీ-ఇన్‌స్టాల్ (డిఫాల్ట్‌గా) చేయాలంటూ కేంద్రం ఇచ్చిన ఆదేశాలపై విపక్షాలు మండిపడుతున్నాయి.పార్లమెంట్‌లో ఈ అంశంపై తీవ్ర స్థాయిలో చర్చ జరిగింది. ప్రధానంగా కాంగ్రెస్, శివసేన, దీన్ని తీవ్రంగా విమర్శిస్తూ, ఇది.. ప్రైవసీ




ఉల్లంఘనే అంటూ సభా కార్యక్రమాలకు అడ్డుతగిలాయి. దీంతో సభలో తీవ్ర గందరగోళం ఏర్పడింది. విపక్ష కాంగ్రెస్ దీనిమీద వాయిదా తీర్మానం దాఖలు చేసి, సంచార్ సాథీపై విస్తృత చర్చ కావాలని డిమాండ్ చేశాయి.సంచార్ సాథీ యాప్ ఫోన్ యూజర్ల కదలికల్ని, మెసేజెస్, కాల్స్ మానిటర్ చేస్తుందని ప్రతిపక్షాలు ఆరోపిస్తున్నాయి. కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ %ఖజ% వేణుగోపాల్ దీనిని ఇదొక డిస్టోపియన్ టూల్ అని.. ఇది ప్రతి భారతీయుడిని మానిటర్ చేయడమేకాకుండా. వారి ఆర్థిక హక్కులపై దాడిగా అభివర్ణించారు. దీని అమలు రాజ్యాంగ విరుద్ధమని విమర్శించారు.లోక్‌సభలో కాంగ్రెస్ రేణుక చౌదరి దీనిపై వాయిదా తీర్మానం దాఖలు చేశారు. శివ సేన ప్రియాంక చతుర్వేది దీనిపై మాట్లాడుతూ ఇది ఒక దారుణమైన పరిణామమని.. ఇది భవిష్యత్‌లో నియంతృత్వానికి దారితీస్తుందన్నారు. తృణమూల్ కాంగ్రెస్ ఎంపీ సాగరిక ఘోస్ కూడా దీనిని తీవ్రంగా తప్పుబట్టారు. ఇది ప్రభుత్వంపై నమ్మకాన్ని సన్నగిల్లేలా చేస్తుందని విమర్శించారు.విపక్షాల ఆందోళన నేపథ్యంలో పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరెన్ రిజిజు సంచార్ సాథీ యాప్ పై వివరణ ఇచ్చే ప్రయత్నం చేశారు. సంచార్ సాథీ మీద చర్చకు ప్రభుత్వం వ్యతిరేకం కాదని, కానీ ఎజెండా ప్రకారం. సెషన్‌లో 14 బిల్లులపై ఫోకస్ పెడదామని సూచించారు. అటు, డిపార్ట్ మెంట్ ఆఫ్ టెలికాం (%ణశీ%) కూడా దీనిపై స్పందించింది. సంచార్ సాథీ కేవలం ప్రజల సైబర్ సెక్యూరిటీ కోసం ఉద్దేశించింది మాత్రమేనని, ఇందులో ప్రైవసీ ఉల్లంఘన లేదంది. ఈ యాప్ యూజర్ డేటా రక్షిస్తుందని తెలియజేసింది.

# రెండు దశల్లో 'జన గణన'- డిజిటల్ విధానంలో నిర్వహిస్తాం: కేంద్రం

**న్యూ ఢిల్లీ:** దేశంలో జనగణన రెండు దశల్లో నిర్వహించనున్నట్లు కేంద్ర ప్రభుత్వం తెలిపింది. 2026 ఏప్రిల్ - సెప్టెంబర్ మధ్య మొదటి దశ, 2027 ఫిబ్రవరిలో రెండో దశ జన గణన జరుగుతుందని మంగళవారం లోక్‌సభకు తెలిపింది.కాంగ్రెస్ అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీ వేసిన ప్రశ్నకు, హోమ్ వ్యవహారాల సహాయ మంత్రి నిత్యానంద్ రాయ్ సమాధానం ఇస్తూ, జన గణన గురించి తెలిపారు. జన గణన మొదటి దశలో హౌస్ లిస్టింగ్, సెన్సెన్స్, రెండో దశలో జనాభా లెక్కల సేకరణ జరుగుతుందని స్పష్టం చేశారు. 'మొదటి దశ జన గణన 2026 ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ వరకు జరుగుతుంది. అయితే ఆయా రాష్ట్రాల, కేంద్రపాలిత ప్రాంతాల సౌలభ్యానికి అనుగుణంగా 30 రోజుల వ్యవధిలోనే సెన్సెస్? నిర్వహణ ఉంటుందని' నిత్యానంద్ రాయ్ పేర్కొన్నారు."జన గణన 2027 ఫిబ్రవరి నుంచి మార్చి 1 మధ్యలో జరుగుతుంది. అయితే లద్ధాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల్లోని మంచుతో కప్పపడే నాన్-సింక్రోనస్ ప్రాంతాల్లో జన గణన 2026 సెప్టెంబర్ నుంచి అక్టోబర్? 1 మధ్య జరుగుతుంది" అని నిత్యానంద్ రాయ్ లోక్‌సభకు తెలిపారు.ఈ ప్రక్రియకు ముందు వివిధ మంత్రిత్వశాఖలు, విభాగాలు, సంస్థలు, సెన్సెస్ డేటా యూజర్ల నుంచి వచ్చిన సలహాలు, సూచనలు ఆధారంగా జన గణన ప్రశ్నాపత్రాన్ని రూపొందించినట్లు మంత్రి నిత్యానంద్ రాయ్?



చెప్పారు. మన దేశంలో జన గణనకు 150 ఏళ్లకు పైగా చరిత్ర ఉందని, ఇంతకు ముందు నిర్వహించిన జనాభా లెక్కల నుంచి నేర్చుకున్న పాఠాలను తదుపరి జన గణన కోసం పరిగణనలోకి తీసుకుంటామని ఆయన అన్నారు.కుల గణన కూడామరో ప్రశ్నకు సమాధానం ఇస్తూ, ఈ ఏడాది ఏప్రిల్? 30న రాజకీయ వ్యవహారాల క్యాబినే కమిటీ నిర్ణయించిన విధంగా, కుల గణన కూడా ఈ జనాభా గణనలోనే జరుగుతుందని నిత్యానంద్ రాయ్ లోకసభకు తెలిపారు.డిజిటల్ విధానంలో జనగణనమరో ప్రశ్నకు జవాబిస్తూ, 2027 జనాభా లెక్కింపు డిజిటల్ వేలో నిర్వహించనున్నట్లు ఆయన పేర్కొన్నారు. మొబైల్ యాప్?ల ద్వారా డేటాను సేకరిస్తామని, స్వీయ గణనకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ డిజిటల్ విధానంతో జనాభా లెక్కించేందుకు అధికారులతోపాటు ప్రజలకూ అవకాశం ఇవ్వనున్నారు. ఇంతకు మునుపే రిజిస్ట్రార్ జనరల్, జనాభా గణన కమిషనర్ కార్యాలయం పౌరులను అడగడానికి దాదాపు 30కిపైగా ప్రశ్నలను సిద్ధం చేసింది. ఈ సర్వేలో ఫోన్లు, ఇంటర్నెట్, వాహనాలు (సైకిల్, స్కూటర్, బైక్, కారు, జీప్, వ్యాన్), గృహోపకరణాలు (రేడియో, టీవీ, ట్రాన్సిస్టర్) వంటి వస్తువుల యాజమాన్యం గురించి ప్రజలను అడుగుతారు. తృణధాన్యాల వినియోగం, తాగునీటి వనరులు, లైటింగ్, మరుగుదొడ్ల వాడకం, స్నానం, వంటగది సౌకర్యాలు, వంట కోసం ఉపయోగించే ఇంధనం, ఎల్పీజీ/పీఎన్జీ కనెక్షన్ గురించి కూడా అడుగుతారు. ఇంటి ఫ్లోరింగ్, గోడలు, పైకప్పు కోసం ఉపయోగించిన మెటీరియల్, నివాసితుల సంఖ్య, ఇంటి గదుల సంఖ్య, ఇంటి యజమాని గురించి ప్రశ్నలు ఉంటాయి.పదేళ్లకొకసారి జనగణనమన దేశంలో సాధారణంగా పదేళ్లకోసారి జనాభా లెక్కలు నిర్వహిస్తారు. ఆఖరిగా 2011లో జనాభా లెక్కలు సేకరించారు. ఆ తర్వాత కొవిడ్ కారణంగా 2021లో నిర్వహించాల్సిన జనగణన నిలిచిపోయింది. త్వరలో చేపట్టనున్నది 16వ జనాభా గణన. దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత లెక్కవేసుకుంటే ఇది 8వది అవుతుంది.

# కాల్పుల విరమణ విజ్ఞప్తి పాకిస్థాన్ నుంచే వచ్చింది

**న్యూ ఢిల్లీ :**ఆపరేషన్ సిందూర్ సమయంలో నౌకాదళం దాడుల ముప్పును గ్రహించే పాకిస్థాన్, కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేసినట్లు నౌకాదళం వైస్ అడ్మిరల్ కె.స్వామినాథన్ తెలిపారు. నౌకాదళం వార్షికోత్సవానికి ముందు మీడియాతో మాట్లాడిన వైస్ అడ్మిరల్ స్వామినాథన్ ఆపరేషన్ సిందూర్ సందర్భంగా అతితక్కువ సమయంలో 30కిపైగా నౌకలను, జలాంతర్గాములను సమీకరించినట్లు చెప్పారు. విక్రాంత్ క్యారియర్ బ్యాటిల్ గ్రూప్‌లో భాగంగా మక్రాన్




తీరంలో నౌకలను ముందు వరుసలో నిలిపినట్లు వెల్లడించారు.'ఏప్రిల్‌లో వరుసగా ఆయుధ పేలుళ్లు విజయవంతంగా నిర్వహించటం సహా భారత నౌకాదళం మోహరింపు వల్ల పాకిస్థాన్ నౌకాదళం తన తీరప్రాంతానికే పరిమితమైంది. భారత నౌకాదళం దాడుల ముప్పును గ్రహించి పాకిస్థాన్ కాల్పుల విరమణకు విజ్ఞప్తి చేయటానికి ఒక కారణం.' అని స్వామినాథన్ చెప్పారు.

# పార్లమెంట్‌లో ఎస్ఐఆర్ పై చర్చిద్దాం విపక్షాలకు ఆహ్వానం

**న్యూ ఢిల్లీ :**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్)పై చర్చ కోసం పార్లమెంట్ కార్యకలాపాలు పదేపదే వాయిదా పడుతున్న నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పార్లమెంట్‌లో నెలకొన్న ప్రతిష్టంభనను తొలగించేందుకు విపక్ష పార్టీల నేతలను చర్చలకు ఆహ్వానించింది. ఈ విషయాన్ని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం వెల్లడించారు.శీతాకాల సమావేశాలు ప్రారంభమైనప్పటి నుంచి విపక్షాలు 'ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ' (ఎస్ఐఆర్)పై చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తున్నాయి. దీనితో పదేపదే పార్లమెంట్ ఉభయ సభలు వాయిదా పడుతూ వస్తున్నాయి. దీనితో ఈ ప్రతిష్టంభనను ముగించడానికి వివిధ పార్టీల నేతలను చర్చలకు ఆహ్వానించామని, అయితే ఈ చర్చలకు ఎటువంటి గడువును నిర్ణయించలేదని కిరణ్ రిజిజు లోక్‌సభలో చెప్పారు.9 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో చేపట్టిన ఎస్ఐఆర్‌పై చర్చ చేయాలని విపక్షాలు నినాదాలు చేస్తున్న సమయంలో, కిరణ్ రిజిజు మాట్లాడుతూ, "ప్రభుత్వం ఏ అంశంపై అయినా చర్చించడానికి సిద్ధంగా ఉంది. ఇందుకోసం వివిధ పార్టీల నాయకులను చర్చలకు ఆహ్వానించాం. కానీ కేవలం ఎస్?ఐఆర్ అనే ఒక అంశంపై చర్చించడానికి పార్లమెంట్ కార్యకలాపాలకు అంతరాయం కలిగించలేం. చిన్న చిన్న పార్టీలు కూడా తమకు అత్యంత ముఖ్యమైన అంశాలపై చర్చించాలని అనుకుంటున్నాయి. వాటికంటే ఎస్ఐఆర్‌పై చర్చ ఎక్కువేమీ కాదు" అని రిజిజు



పేర్కొన్నారు.బిహార్ ఎన్నికల్లో ఘోరపరాజయం పాలైన కాంగ్రెస్‌ను కిరణ్ రిజిజు విమర్శిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. "2 నుంచి 4 పార్టీలు పార్లమెంట్ కార్యకలా పాలకు అంతరాయం కలిగిస్తున్నాయి. ప్రజాస్వామ్యంలో గెలుపు, ఓటములు సహజం. కానీ ఓటమి వల్ల కలిగిన కోపాన్ని వెళ్లగక్కకూడదు. కానీ ఓడిన (కాంగ్రెస్) పార్టీ నేతలు ఇలా సభకు అంతరాయం కలిగిస్తూ, ప్రజల విశ్వాసాన్ని కోల్పోతున్నారు. దివంగత బీజేపీ నేత అటల్ బిహారీ వాజ్‌పేయీ కూడా ఎన్నికల్లో ఓడిపోయారు" అని రిజిజు అన్నారు.మరోవైపు, లోక్‌సభలో నిరసన తెలుపుతున్న సభ్యులను ఉద్దేశించి రిజిజు మాట్లాడుతూ, సభా మర్యాదను కాపాడాలని, చిన్న పార్టీల నేతలు చెప్పే సమస్యల గురించి కూడా వినాలని అన్నారు. "దయచేసి దేనికీ ఒక టైమ్‌లైన్ పెట్టకండి. నేను వివిధ రాజకీయ పార్టీల నేతలతో చర్చలు జరపబోతున్నాను. అవి అధికారికంగాగానీ, అనధికారి కంగా కానీ కావచ్చు. ప్రతీదీ యాంత్రికంగా ఉండకూడదు. పార్లమెంటరీ ప్రజాస్వామ్యంలో మనం చర్చల్లో పాల్గొనాలి" అని రిజిజు అన్నారు.పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభ మైనప్పటి నుంచి ప్రతిపక్ష ఎంపీలు ఎస్ఐఆర్‌పై చర్చించాలని ఉభయసభల్లో నిరసనలు చేపట్టాయి. దీనితో రెండు సభలు పదే పదే వాయిదా పడుతూ వస్తున్నాయి. మంగళవారం ఇప్పటి వరకు లోక్?సభ రెండు సార్లు, రాజ్యసభ ఒక్కసారి వాయిదా పడింది.వాస్తవానికి పార్లమెంటు శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. 15 రోజుల పాటు సాగనున్న ఈ సమావేశాలు డిసెంబర్ 19న ముగియనున్నాయి. దేశ చరిత్రలోనే ఈ అతితక్కువ సమయం కొనసాగిన శీతాకాల సమావేశాలుగా ఇవి నిలవనున్నాయి. మోదీ సర్కార్ ఈ సమావేశాల్లోనే 13 బిల్లులను ఆమోదించాలని భావిస్తోంది. వీటిలో ఒకటి ఆర్డినెన్స్ స్థానంలో ఉండగా, రెండింటిని లోక్‌సభ కమిటీ ఆమోదించింది. మరోవైపు ఎన్నికల సంఘం చేపట్టిన ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై పార్లమెంటులో చర్చించాలని మెజార్టీ విపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి. ఢిల్లీ పేలుడు ఘటన నేపథ్యంలో దేశ భద్రత, విదేశాంగ విధానం, రైతుల సమస్యలు, ఢిల్లీలో వాయు కాలుష్యంపైనా చర్చించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. ఎస్ఐఆర్‌పై చర్చ చేపట్టాల్సిందేనని తృణమూల్ కాంగ్రెస్ కూడా డిమాండ్ చేసింది.

# తీరు మార్చుకోని పాక్ భారత గగనతలంలోకి విమానాలను అనుమతించినా

**న్యూ ఢిల్లీ:** దిత్వా తుపానుతో ఇబ్బందుల్లో పడిపోయిన శ్రీలంకను ఆదుకునేందుకు భారత్ రంగంలోకి దిగింది. ఆపరేషన్ సాగర్ బంధు పేరిట మానవతాసాయాన్ని అందిస్తోంది. ఇక శ్రీలంకకు తామూ సాయం చేస్తామన్న పాక్‌కు కూడా భారత్ సహకరించింది. పాక్ విమానాలు భారత గగనతలం మీదుగా



శ్రీలంక చేరేందుకు అడిగిన వెంటనే అనుమతించిందిఅయితే, భారత్‌పై దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్న పాక్ మరోసారి తన కుయుక్తులను ప్రయోగించింది. పాక్ మీడియా భారత్‌పై ఫేక్ వార్తలను వండివార్చింది. మానవతా సాయానికి ఉద్దేశించిన విమానాలను కూడా భారత్ తన గగనతలంలోకి అనుమతించలేదంటూ వార్తలను ప్రచురించింది.పాక్ దుష్ప్రచారాన్ని భారత్ వర్గాలు వెంటనే ఖండించాయి. పాక్ అడిగిన వెంటనే కావాల్సిన అనుమతులు ఇచ్చామని తెలిపాయి. ప్రామాణిక పద్ధతులు, సాంకేతిక అంశాలు, భద్రతా పరమైన సమస్యలను పరిగణలోకి తీసుకుని అనుమతులు ఇచ్చామని తెలిపాయి.భారత వర్గాల ప్రకారం, సోమవారం మధ్యాహ్నం 1 గంటకు పాక్ అధికారికంగా అనుమతిని కోరింది. సంక్షోభంలో ఉన్న శ్రీలంక ప్రజలను దృష్టిలో పెట్టుకుని భారత్ అత్యంత వేగంగా స్పందించింది. కేవలం నాలుగు గంటల వ్యవధిలోనే కావాల్సిన అనుమతులను జారీ చేసింది. పాక్ మీడియా వార్తలన్నీ అసత్యాలేనని భారత వర్గాలు తేల్చి చెప్పాయి.ఇక శ్రీలంకను ఆదుకునేందుకు భారత్ 53 టన్నుల వివిధ రకాల సహాయక సామగ్రిని పంపించింది. శ్రీలంక ఎయిర్ ఫోర్స్‌తో కలిసి భారత నేవీ పలు సహాయక చర్యల్లో పాల్గొంటోంది. జాతీయ విపత్తు నిర్వహణ బృందం, వైద్య బృందాన్ని కూడా శ్రీలంకకు పంపించింది. ఈ నేపథ్యంలో శ్రీలంక భారత్‌కు ధన్యవాదాలు కూడా తెలిపింది. మరో దిత్వా బారిన పడి ఇప్పటివరకూ 360 మంది కన్నుమూశారు. మరో 370 మంది గల్లంతయ్యారు. నిర్వాసితులుగా మారిన సుమారు 2 లక్షల మందిని ప్రభుత్వం తాత్కాలిక వసతి కేంద్రాలకు తరలి ంచింది. కండి, బదుల్లా, నువారా ఎలియా, మటాలే జిల్లాలో తుఫాను బీభత్సం అధికంగా ఉంది.

# రాజ్‌భవన్ కాదు ఇక నుంచి లోక్ భవన్

**న్యూ ఢిల్లీ :**కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.. ముఖ్యంగా.. పాలన భావన కేవలం పరిపాలనాపరమైనది కాదు. ఇది సాంస్కృతిక వైభవాన్ని తెలపడంతోపాటు.. నైతికమైనది అని గుర్తుచేసేలా.. వలసవాద పేర్లు, చిహ్నాలను రద్దు చేస్తోంది.. అంతేకాకుండా.. భారత ప్రజాస్వామ్యం అధికారం కంటే బాధ్యతను, హోదా కంటే సేవను ఎంచుకుంటోంది.. అనేలా.. పలు కీలక నిర్ణయాలు తీసుకుంటోంది.. అందులో భాగంగా.. గవర్నర్‌ల అధికారిక నివాసాలైన రాజ్ భవన్ పేర్లను ఇకపై లోక్ భవన్‌గా పిలవనున్నారు.. 'ప్రజా సేవ' అనే ప్రభుత్వ నినాదానికి అనుగుణంగా ఈ మార్పు చేయాలని కేంద్రం నిర్ణయించుకుంది.. దీనికి అనుగుణంగా.. కేంద్ర హోం శాఖ కీలక ప్రకటన చేసింది.. దేశవ్యాప్తంగా గవర్నర్ల అధికారిక నివాసం, కార్యాలయ భవనంగా ఉన్న 'రాజ్ భవన్' పేరును 'లోక్ భవన్'గా మార్పు చేస్తున్నట్లు ఈ నెల 25వ తేదీన జారీ చేసిన అధికారిక ఉత్తర్వుల్లో పేర్కొంది.. దేశంలో ఎక్కడా 'రాజ్ భవన్' అనే పదం అధికారికంగా ఉపయోగించరాదని కేంద్రప్రభుత్వం స్పష్టం చేసింది. రాజ్యాంగంలో గవర్నర్ పదవి రాజన్యతకు ప్రతీక




కాదని, ప్రజల ప్రతినిధిగా పనిచేసే వ్యవస్థ అనే ఉద్దేశంతో 'లోక్ భవన్' అంటే.. ప్రజల భవనం గా కొత్త పేరును ఎంచుకున్నట్లు అధికార వర్గాలు తెలిపాయ. ఈ మార్పు ద్వారా రాజ్యాంగ గణతంత్ర విలువలను మరింత బలపరుస్తున్నట్లు అధికారంలోకి వచ్చినప్పటి నుంచి కీలక నిర్ణయాలు నిశ్శబ్దంగా.. లోతైన మార్పునకు గురవుతున్నాయి. పాలన భావన కేవలం పరిపాలనాపరమైనది కాదు. ఇది సాంస్కృతిక .. నైతికమైనది.. అంటూ మోదీ ప్రభుత్వం గుర్తుచేస్తోంది.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో, పాలనా స్థలాలు కర్తవ్యం పారదర్శకతను ప్రతిబింబించేలా పునర్నిర్మిం చబడ్డాయి. ప్రతి పేరు, ప్రతి భవనం, ప్రతి చిహ్నం ఇప్పుడు ఒక సాధారణ ఆలోచనను సూచిస్తుంది.. ప్రభుత్వం ప్రజలకు సేవ చేయడానికి ఉంది.. అనేలా ప్రతి నిర్ణయం ప్రతిబింబి స్తోంది. అంతకు ముందు రాజ్ పథ్ .. కర్తవ్య మార్గంగా మారింది. ఒక మైలురాయి వీధి కాదు. ఇది ఒక విధి. వలసవాద పేర్లు, చిహ్నాలను రద్దు చేస్తామని ప్రధాని మోదీ చెప్పిన విధంగా.. ఇండియా గేట్ వద్ద ఉన్న నేతాజీ విగ్రహం నుంచి రాష్ట్రపతి భవన్ వరకు ఉన్న మార్గాన్ని కర్తవ్యపథ్‌గా నామకరణం చమోదీ అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రధానమంత్రి అధికారిక నివాసాన్ని 2016లో మార్చారు.. ఇది ప్రత్యేకతను కాదు, సంక్షేమాన్ని తెలియజేసే పేరు. ఎన్నికైన ప్రతి ప్రభుత్వానికి ముందున్న పనికి గుర్తుగా అభిప్రాయపడ్డారు.ప్రధాని కార్యాలయాన్ని సేవా తీర్థ్ అని నామకరణం చేశారు. సేవా స్ఫూర్తిని ప్రతిబింబించేలా %-% జాతీయ ప్రాధాన్యతలు రూపుదిద్దుకునేలా కార్యాలయాన్ని రూపొందించారు.కేంద్ర సచివాలయానికి కర్తవ్య భవన్ అని పేరు పెట్టారు. ప్రజా సేవ అనేది ఒక నిబద్ధత అనే ఆలోచన చుట్టూ నిర్మించబడిన విశాలమైన పరిపాలనా కేంద్రం..

# విపక్ష పార్టీల ఫ్లోర్ లీడర్లతో స్పీకర్ ఓంబిర్లా సమావేశం

**న్యూ ఢిల్లీ :**పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో తొలి రెండు రోజులు ఎలాంటి చర్చ లేకుండా ముగిశాయి. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణను వ్యతిరేకిస్తూ ఉభయసభల సభ్యులు ఆందోళనకు దిగడంతో గందరగోళం నెలకొంది. మంగళ వారం కూడా ముందుగా వందేమాతరం పై చర్చకు ప్రభుత్వం పూనుకోగా.. పై చర్చకు ప్రతిపక్షాలు పట్టుబట్టాయి.తీవ్ర గందరగోళం కారణంగా లోక్‌సభ రేపటికి వాయిదాపడింది. ఇకముందు కూడా ఉభయసభలు సజావుగా సాగే అవకాశం లేకపోవడంతో స్పీకర్ ఓంబిర్లా విపక్ష పార్టీల



శాసనసభాపక్ష నేతలతో సమావేశమై పరిస్థితిని చక్కదిద్దాలని నిర్ణయించినట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. పార్లమెంట్ హౌస్‌లోని స్పీకర్ చాంబర్‌లో ఈ సమావేశం జరుగనున్నట్లు సమాచారం.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..